# కొద్ద కథలు

## ఖిడ్కీ

"అసలు 'డ డ డా ...' సాంగుతో మిమ్మానందింప చేయ రెహనా వచ్చుచున్నది" అన్నమాటలు చూసా 'ఖిడ్కీ' వాల్‌పోస్టుమీద ఆపాటవినాలని కుతూహలంకలిగి ఆ రాత్రే బయలుదేరాం మామిత్రత్రయం ఫస్టుషోకి "డ డ డా డ డ డా ... ఒరిజినల్ సాంగు" అనడంతో ఇంచుమించు హాలు ఫుల్ అయింది.

ఆట సగమయిందో ఇంతట్లోకే పట్టుకుంది దిక్కుమాలిన వాన హెూరున. అసలే హాలు రేకుషెడ్డు. ఇక చూసుకోండి. వాన అలా హెూరునకురుస్తుంటే హాలుమీదనున్న రేకుల చప్పుడులో ఒక్క సంభాషణ వినిపించదు కదా! మామూలప్పుడే వినిపించని ట్రాన్సులేటరుగారి గొంతుక అసలే వినిపించ లేదని వేరే చెప్పాలా? పోనీ సంభాషణ వినిపించకపోతేపోయింది ఉత్తి పిక్చరు "మూకీ"లాగ ఉంటుంది చూడవచ్చును కుంటే హాలుకివున్న కిటికీల్లోంచి వర్షం పడి హాలులో రెండు చివర్ల కూర్చున్న వాళ్ళూ తడిసి ముద్దయిపోతుంటే ఇక సినిమా ఏంచూచేది "కిటికీ" లన్నా మూస్తే పిక్చరేమన్నా కాస్త చూడ వచ్చునుకొని "ఖిడ్కీ బంద్‌కరో" అన్నాం మా హిందీభాషా పాండిత్యం వెల్లడయేట్లా. అది విని మా ప్రక్కనున్న వాళ్ళంతా అదేమాట అన్నారు గట్టిగా. కొంతసేపట్లో హాలంతా ఆమాటె మారుమ్రోగసాగింది. "ఖిడ్కీ బంద్ కరో—ఖిడ్కీ బంద్ కరో" అని ప్రేక్షకులంతా అరుస్తుంటే ఆపరేటరుగారేమనుకున్నారో కాని ఆట ఆపేసారు. తరువాత మేనేజరుగారు హడావిడిగా వచ్చి "ఏం జరిగిందండి? ఆట ఎందుకు ఆపివేయమన్నారట?" అని అడుగుతుంటే నే వెళ్ళి జరిగిన సంగతి చెప్పి "మేం 'ఖిడ్కీ' అంటే 'కిటికీ'లను మూయమన్నాం. సినిమా ఆపు చేయ మన లేదండీ" అంటే ఆయన ఆపరేటరు చేసినపనికి నవ్వుకుని కిటికీలను మూయించి తిరిగి ఆట కంటిన్యూ చేయించారు. రెహనా పాడిన "డడడా డడడా..." సాంగు ఏం విన్నామో జ్ఞాపకంలేదు కాని ఆరాత్రి తడిసిన బట్టలతో వణుకుతూ ఇంటికి వెళ్లడం మాత్రం ఇంకా మరుపుకు రావటం లేదు.

సి. హెచ్. శ్రీరామమూర్తి

*   *   *

## అసలు రహస్యం

ఆరోజు తలవనితలంపుగ సినిమాకు వెళ్ళాను. నేను వెళ్లేసరికే బెల్లుఅవడం వల్ల కుర్చీటిక్కట్ తీసుకుని హాల్లోకి ప్రవేశించాను. నాఫ్రెండ్ మిస్టర్ 'రావ్' హాల్లో ప్రత్యక్షమయ్యాడు. అతడిప్రక్క సీటు ఖాళీగావుంది. ఆ ప్రక్కసీటు లోనే పదహారేళ్ల యువతి కూర్చుని వుంది. ఆమె అందం ఎంత స్త్రీద్వేషినైనా క్షణంలో నుతిచెడగొడుతుంది. నేను రాకపూర్వం మావాడామెతో మాటలు కలిపాడెమోగాని, నేను వచ్చినతర్వాత మాత్రం యిద్దరూ పెద్దమనుషుల్లా కూర్చున్నారు. నేనామెవిషయం మావాడితో మాట్లాడ యత్నించాను. మా వాడు "అబ్బ యెప్పుడూ అమ్మాయిల గొడవేనా, విసివిని తలనొప్పి కట్టింది. కాస్త ఆపుదూ" అన్నాడు. ఎప్పుడూ ఆడపిల్లల Husk తో నన్ను 'బోర్' చేసేవాడు ఇలా మారినందు కాశ్చర్యపోయాను. పిక్చరు అయిపోయింది. మేమింటిముఖం పట్టాం. ఆమె రిక్షా కూడ మావెంటే వస్తున్నది. యిాలోగా మావాడియిల్లు వచ్చింది. మావాడితో పాటు రిక్షాకూడ ఆగింది. "కొంపతీసి మీ ఇంటికి కాదుగదా!" అన్నా నేను కాస్త ద్వేషపూరితమైన చిర్నగవుతో. "ఆ అమ్మాయి మా మామయ్యకూతురు ఇంటరుజూనియర్ చదువుతోంది. పెళ్లి చేసుకోమని మా మామయ్య నన్ను వకటేపోరు. ఇంకోవారంలో నాపెళ్ళి" అన్నాడు. నా వళ్ళు ఝల్లుమంది. "లక్కీఛాన్స్ తప్పకుండచేసుకో" అని గొణుగుతూ ఇంటిదారిపట్టాను.

బాలభాస్కర్

*   *   *

## రోజులు మారాయి

ఈరోజుల్లో గురువుగారంటే ఎవరికీ భయంలేదు. భయంలేకపోగా గురువు అనే పదంయొక్క భావమే మార్చివేశారు. ఇదివరకు విద్యనేర్పే ఉపాధ్యాయులను మాత్రమే గురువుగారనే వారు. నేడు ప్రతివాడూగురువయ్యాడు. ఎవరినోటవిన్నా "గురూ" అనే మాట తరచుగా వినబడుతుంది. రోడ్డుమీద ఏ ఇద్దరైనా ఎదురుపడటం ఆలస్యం, వెంటనే నమస్తేగురూ అని అనుకోవటం అలవాటైపోయింది. పూర్వం గురువే దైవమని భావించేవారు. గురువుగారు కనుపించగనే భక్తితో గౌరవంగా నమస్కారంచేశేవారు. కాని 20 వ శతాబ్దములో విద్యార్థులు ఉపాధ్యాయులకు నమస్కారం చేస్తున్నారా లేదా అనే